రాగం :

తాళం :

రచన : నార్ల చిరంజీవి

సంగీతం :

గానం :

# 127. జన్మభూమి కన్న స్వర్గంబు

జన్మభూమి కన్న స్వర్గంబు వేరేది

మాతృభాషకన్న మధుర మేది

తల్లికన్న వేరె దైవమింకేదిరా?

తెలియుమోయి నీవు తెలుగుబిడ్డ !

మధుర మధురమైన మన భాషకంటెను

చక్కనైన భాష జగతి లేదు

తల్లిపాలకంటె తనయుల కే పాలు

బలమునీయ గలవు తెలుగుబిడ్డ !

అలర పలనాటి బాలుడే అన్న యనుము

అమర రుద్రమదేవి నా కప్ప యనుము

తిక్కనామాత్యుడే గురుదేవు డనుము

ఇట్టి వీరాంధ్ర జాతిలో బుట్టితనుము